# నవల

1. నవల అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?

జ. ఇంగ్లిష్‌లోని Novel నుంచి

2. వచన ప్రబంధం, నవీన ప్రబంధం అనే పేర్లు కలిగిన ప్రక్రియ?

జ. నవల

3. నవల అనే శబ్దాన్ని మొదట ప్రయోగించిందెవరు?

జ. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి

4. హిందీ భాషలో నవలను ఏమంటారు?

జ. ఉపన్యాస

5. కన్నడ, మరాఠీ, గుజరాతీ భాషల్లో నవలను ఏమంటారు?

జ. కాదంబరి

6. 1876లో 'మహాశ్వేత' అనే వచన గ్రథాన్ని రాసిందెవరు?

జ. కొక్కొండ వేంకటరత్నం

7. 'మహాశ్వేత' ను తొలి తెలుగు నవల అని భావించిందెవరు?

జ. నిడదవోలు వెంకటరావు

8. బాణుని సంస్కృత కాదంబరికి స్వేచ్ఛానువాదంగా వచ్చిన గ్రంథం?

జ. మహాశ్వేత

9. 1872లో 'శ్రీరంగ రాజ చరిత్రం' ఎవరు రాశారు?

జ. నరహరి గోపాల కృష్ణమ శెట్టి

10. 'శ్రీరంగ రాజ చరిత్రం'కు మరో పేరు?

జ. సోనాబాయి పరిణయం

11. తొలి తెలుగు నవల?

జ. రాజశేఖర చరిత్ర

12. 1878 లో రాజశేఖర చరిత్రను రచించెందెవరు?

జ. కందుకూరి వీరేశలింగం పంతులు

13. రాజశేఖర చరిత్రకు మరో పేరు?

జ. వివేక చంద్రిక

14. తొలి సాంఘిక నవల?

జ. రాజశేఖర చరిత్ర

15. రాజశేఖర చరిత్ర నవలకు ఏ ఆంగ్ల నవల ప్రేరణ?

జ. గోల్డ్ స్మిత్ – 'వికారాఫ్ వేక్ ఫీల్డ్'

16. ఆంగ్లంలోకి అనువదించిన తొలి తెలుగు నవల?

జ. రాజశేఖర చరిత్ర

17. రాజశేఖర చరిత్రకు ఇంగ్లీష్‌లో పెట్టిన పేరు?

జ. Fortune's Wheel

18. రాజశేఖర చరిత్రను మొదట ఏ పత్రికలో ధారావాహికగా ప్రచురించారు?

జ. వివేక వర్ధిని

19. రాజశేఖర చరిత్ర నవలపై వచ్చిన విమర్శనా గ్రంథం?

జ. వివేక చంద్రికా విమర్శనం

20. 'వివేక చంద్రికా విమర్శనం' రాసిందెవరు?

జ. కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి

21. 'సత్యరాజా పూర్వ దేశ యాత్రలు' అనే నవల రాసిందెవరు?

జ. కందుకూరి వీరేశలింగం పంతులు

22. ఆంగ్లంలో స్విఫ్ట్ రాసిన 'గలివర్ ట్రావెల్స్'ను పోలిన నవల?

జ. సత్యరాజా పూర్వ దేశ యాత్రలు

23. చిలకమర్తి మొదటి నవల?

జ. రామచంద్ర విజయం

24. చింతామణి పత్రిక నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతి పొందిన చిలకమర్తి నవల?

జ. రామచంద్ర విజయం

25. నవలా రచనా ప్రోత్సాహానికై పోటీలు నిర్వహించిన పత్రిక?

జ. చింతామణి

26. తొలి తెలుగు హాస్య నవల ఏది? ఎవరు రాశారు?

జ. గణపతి(చిలకమర్తి వారి రచన)

27. విశ్వనాథ సత్యనారాయణ తొలి నవల?

జ. అంతరాత్మ(1919)

28. 'వేయిపడగలు' నవల రచయిత?

జ. విశ్వనాథ సత్యనారాయణ

29. పసిరిక పాత్ర గల్గిన నవల?

జ. వేయిపడగలు

30. వేయిపడగలు నవలను పి.వి. నరసింహారావు ఏ పేరుతో హిందీలోకి అనువదించారు?

జ. సహస్రఫణ్

31. విశ్వనాథ సత్యనారాయణ ఇతర నవలలు?

జ. ఏక వీర చెలియలికట్ట బద్దన్న సేన పులుల సత్యాగ్రహం

32. విశ్వనాథ సత్యనారాయణ హాస్యనవల?

జ. విష్ణు శర్మ ఇంగ్లీషు చదువు

33. 'నారాయణ రావు' నవల ఎవరిది?

జ. అడవి బాపిరాజు

34. అడవి బాపిరాజు నవల్లో ప్రసిద్ధమైంది?

జ. హిమబిందు

35. 'శశిరేఖ', 'అరుణ', 'దైవమిచ్చిన భార్య' నవలలు ఎవరివి?

జ. గుడిపాటి వెంకటాచలం

36. 'మైదానం' అనే నవలను రచించిందెవరు?

జ. గుడిపాటి వెంకటచలం

37. కొడవగంటి కుటుంబరావు రచించిన ప్రముఖ నవల?

జ. చదువు

38. 'అరుణోదయం', 'గడ్డు రోజులు', 'అనుభవం', 'ప్రేమించిన మనిషి' అనేవి ఎవరి నవలలు?

జ. కొడవగంటి కుటుంబరావు

SAKSHI

39. 'చివరకు మిగిలేది' నవల ఎవరిది?

జ. బుచ్చిబాబు

40. త్రిపురనేని గోపిచంద్ మొదటి నవల ?

జ. పరివర్తన

41. 'అసమర్థుని జీవయాత్ర' నవలా రచయిత?

జ. గోపీచంద్

42. అస్తిత్వ వాదం కలిగిన గోపీచంద్ నవల?

జ. మెరుపులు -మరకలు

43.'పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా' ఎవరి నవల?

జ. గోపీచంద్

44. తెలంగాణ పోరాట నేపథ్యంలో వెలువడిన తొలి తెలుగు నవల?

జ. మృత్యుంజయులు

45. 'మృత్యుంజయులు' నవలను ఎవరు రాశారు?

జ. బొల్లిముంత శివరామకృష్ణ

46. తెలంగాణ విమోచన నేపథ్యంలో వెలువడిన నవల?

జ. ప్రజల మనిషి

47. 'ప్రజల మనిషి' నవలా రచయిత?

జ. మట్టికోట ఆళ్వారు స్వామి

48. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి మొదటి నవల?

జ. మిథునానురాగం

49. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ఇతర నవలలు?

జ. ఆత్మబలి రక్షాబంధనం శ్మశానవాటిక

50. బారిస్టర్ పార్వతీశం హాస్య నవల రచయిత?

జ. మొక్కపాటి నరసింహశాస్త్రి

51. 'మాలపల్లి' నవలా రచయిత?

జ. ఉన్నవ లక్ష్మీనారాయణ

52. మాలపల్లి నవలకు మరో పేరు?

జ. సంగ విజయం

53. మహీధర రామమోహన రావు నవలలు?

జ. 'కొల్లాయి గట్టితేనేమి' 'రథచక్రాలు'

54. 'అల్పజీవి' నవలను రచించిందెవరు?

జ. రాచకొండ విశ్వనాథశాస్త్రి(రావి శాస్త్రి)

55. 'రాజు – మనిషి', 'గోవులొస్తున్నాయి జాగ్రత్త', 'రత్తాలు–రాంబాబు' ఎవరి నవలలు?

జ. రాచకొండ విశ్వనాథశాస్త్రి(రావి శాస్త్రి)

## నవలా రచయిత్రులు

56. తెలుగులో మొదటి నవలా రచయిత్రి?

జ. జయంతి సూరమ్మ

57. రంగనాయకమ్మ నవలలు?

జ. బలిపీఠం స్వీట్‌హోం జానకీ విముక్తి పేకమేడలు

58. కాలాతీత వ్యక్తులు నవలా రచయిత్రి?

జ. శ్రీదేవి

59. స్వేచ్ఛా నవల రచయిత్రి?

జ. ఓల్గా

60. ఆకాశంలో సగం నవలా రచయిత్రి?

జ. ఓల్గా

61 భూమి కళ్లు తెరు' ఎవరి నవలా?

జ. బీనాదేవి

62. యుద్ధనపూడి సులోచనారాణి నవలలు?

జ. విజేత, సెక్రటరీ

63. వాసిరెడ్డి సీతాదేవి ఏ నవలను ప్రభుత్వం నిషేధించింది?

జ. మరీచిక

64. 'ఉరిత్రాడు', 'సమత', 'మట్టి మనిషి' నవలను రచించిన రచయిత్రి?

జ. వాసిరెడ్డి సీతాదేవి